


వరద బాధితులకు సహాయం అందజేస్తున్న అసభాను సంస్థ ప్రతినిధులు

## పోలీస్ కుటుంబాలకు గ్యాస్ స్టౌల పంపిణీ

కర్నూలు(సంక్షేమభవన్), న్యూస్‌లైన్: వరద తాకిడితో నష్టపోయిన పోలీస్ కుటుంబాలకు ఆశభాను గ్రూప్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బి.రామభద్ర సహాయం అందజేశారు. బుధవారం గ్యాస్ స్టౌ, రైస్ కుక్కర్, చీరెతో కూడిన కిట్లను 60 మంది బాధిత పోలీస్ కుటుంబాలకు స్థానిక పోలీస్ క్లబ్‌లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ రవీంద్రనాయక్ మాట్లాడుతూ గత నెల 2వ తేదీన వచ్చిన వరదతో జిల్లాకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వరద బాధితుల్లో పోలీసులు కూడా ఉన్నారన్నారు. వారిని ఆదుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ రామ్‌నాథ్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.